# పంచాయతీ సెక్రటరీ మోడల్ గ్రాండ్ టెస్ట్

**ప్రశ్నలు : 150** **మార్కులు : 150** **సమయం: 150 నిమిషాలు**

## పేపర్ - 2 (గ్రామీణాభివృద్ధి - గ్రామీణ సమస్యలు)

**1.** భారత్ నిర్మాణ్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది?

1) 2005 డిసెంబరు 16 2) 2006 డిసెంబరు 16

3) 2007 డిసెంబరు 16 4) 2008 డిసెంబరు 16

**2.** ఆంధ్రప్రదేశ్‌లోని మున్సిపాలిటీల్లో 'సిటిజన్స్ ఛార్టర్' కింద ప్రభుత్వం నిర్దిష్ట వ్యవధిలో ఎన్ని రకాల సేవలు అందిస్తోంది?

1) 13 2) 23 3) 33 4) 43

**3.** ప్రభుత్వం చేసే అన్ని రకాల చెల్లింపులను నేరుగా ఆయా లబ్ధిదారుల ఖాతాలోకే ఆన్‌లైన్‌లో జమ చేసే ఏ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించింది?

1) బ్లూ ఛానల్ 2) ఎల్లో ఛానల్ 3) గ్రీన్ ఛానల్ 4) వైట్ ఛానల్

**4.** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బీఎస్) కింద రాష్ట్రంలోని నిరుపేదలకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ. 5 వేల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎంతకు పెంచింది?

1) రూ. 10 వేలు 2) రూ. 15 వేలు 3) రూ. 20 వేలు 4) రూ. 25 వేలు

**5.** 'అమ్మహస్తం' పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న తొమ్మిది రకాల నిత్యావసర సరుకుల్లో సరుకు - తూకానికి సంబంధించి సరికానిది?

1) కందిపప్పు-కిలో 2) గోధుమపిండి-కిలో

3) చక్కెర-కిలో 4) చింతపండు-అరకిలో

**6.** 2013 ఏప్రిల్ 22న రాష్ట్ర ప్రభుత్వం రైతు చైతన్య యాత్రలను ఎక్కడ ప్రారంభించింది?

1) జడ్చర్ల 2) మాచర్ల 3) మచిలీపట్నం 4) జంగారెడ్డిగూడెం

**7.** 2013 - 14 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎంత మొత్తంతో ఎస్సీ, ఎస్టీల ఉప ప్రణాళికలను ఆవిష్కరించింది?

1) రూ. 10,251 కోట్లు 2) రూ. 11,251 కోట్లు

3) రూ. 12,251 కోట్లు 4) రూ. 13,251 కోట్లు

**8.** దేశంలోనే తొలిసారిగా ఎస్సీ, ఎస్టీల ఉప ప్రణాళికలకు చట్టబద్ధత కల్పించిన రాష్ట్రం ఏది?

1) తమిళనాడు 2) బీహార్ 3) మధ్యప్రదేశ్ 4) ఆంధ్రప్రదేశ్

**9.** 2013 మార్చిలో ప్రభుత్వం కొత్తగా ఎన్ని రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసింది?

1) 5 2) 10 3) 15 4) 20

**10.** రాష్ట్రంలో రేషన్ కార్డులు ఉన్నవారికి ప్రతి నెలా ఏ తేదీల మధ్య నిత్యావసర సరుకులు విక్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది?

1) 1-10 2) 1-15 3) 1-20 4) 1-25

**11.** 1985 లో రద్దు చేసిన ఏ అకాడమీని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పునరుద్ధరించింది?

1) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ 2) ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ

3) ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ 4) పైవన్నీ

**12.** ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం రెవెన్యూ రికార్డుల సంఖ్య?

1) 1 కోటి 30 లక్షలు 2) 2 కోట్ల 30 లక్షలు

3) 3 కోట్ల 30 లక్షలు 4) 4 కోట్ల 30 లక్షలు

**13.** 2013 - 14 రాష్ట్ర బడ్జెట్‌లో గిరిజన సంక్షేమ శాఖకు కేటాయించిన మొత్తం?

1) రూ. 2,026 కోట్లు 2) రూ. 2,126 కోట్లు

3) రూ. 2,236 కోట్లు 4) రూ. 2,346 కోట్లు

**14.** 2012 - 13 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగ వృద్ధిరేటు?

1) 1.66% 2) 1.76% 3) 1.86% 4) 1.96%

**15.** 2010 లో రాష్ట్రంలో శిశు మరణాల రేటు ప్రతి వెయ్యి మందికి 46. అది 2011 నాటికి ఎంతకు తగ్గింది?

1) 45 2) 44 3) 43 4) 42

**16.** 2011 - 12 లో ప్రస్తుత ధరల ప్రకారం రాష్ట్ర మొత్తం తలసరి ఆదాయం?

1) రూ. 65,970 2) రూ. 66,970 3) రూ. 67,970 4) రూ. 68,970

**17.** పాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలో ఎన్నో స్థానంలో నిలిచింది?

1) 1 2) 2 3) 3 4) 4

**18.** ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న రైతు కుటుంబాల సంఖ్య?

1) కోటీ 11 లక్షలు 2) కోటీ 21 లక్షలు

3) కోటీ 31 లక్షలు 4) కోటీ 41 లక్షలు

**19.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలిసారిగా వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికను ఏ రోజున శాసనసభలో ప్రవేశపెట్టింది?

1) 2013 మార్చి 14 2) 2013 మార్చి 16

3) 2013 మార్చి 18 4) 2013 మార్చి 20

**20.** 2011 నవంబరు 4 న రాష్ట్ర ప్రభుత్వం 'మీ సేవ' కార్యక్రమాన్ని ఎక్కడ ప్రారంభించింది?

1) తిరుపతి 2) హైదరాబాద్ 3) మచిలీపట్నం 4) చేవెళ్ల

**21.** 'మన బియ్యం' పథకాన్ని ఏ రోజున ప్రారంభించారు?

1) 2013 జనవరి 16 2) 2013 ఫిబ్రవరి 16

3) 2013 మార్చి 16 4) 2013 ఏప్రిల్ 16

**22.** 2013 జనవరి 6 న ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో నగదు బదిలీ పథకాన్ని ప్రారంభించారు?

1) హైదరాబాద్ 2) చిత్తూరు 3) విశాఖపట్నం 4) తూర్పు గోదావరి

**23.** 2013 జనవరిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ జిల్లాలో అత్యధికంగా 63 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించింది?

1) వైఎస్ఆర్ కడప 2) కర్నూలు 3) ప్రకాశం 4) అనంతపురం

**24.** రాష్ట్ర ప్రభుత్వం 12వ ప్రణాళిక చివరినాటికి ఎన్ని మెగావాట్ల అదనపు విద్యుత్ ఉత్పాదనను లక్ష్యంగా పెట్టుకుంది?

1) 13 వేల మెగావాట్లు 2) 15 వేల మెగావాట్లు

3) 17 వేల మెగావాట్లు 4) 19 వేల మెగావాట్లు

**25.** మల్బరీ, బైవోల్టిన్ సాగు, పట్టుగూళ్లు, పట్టుగుడ్ల ఉత్పత్తిలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన జిల్లా?

1) చిత్తూరు 2) కడప 3) కర్నూలు 4) అనంతపురం

**26.** పోషకాహార లోపం వల్ల సంభవిస్తున్న మాతా, శిశు మరణాలను నివారించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన పథకం?

1) అమ్మహస్తం 2) ఇందిరమ్మ అమృత హస్తం

3) రాజీవ్ బాలసంజీవని 4) బంగారు తల్లి

**27.** 2012 - 13 లో రాష్ట్రంలో జరిగిన ఆహార ధాన్యాల ఉత్పత్తి ఎంత? (లక్షల టన్నుల్లో)

1) 165.75 2) 175.75 3) 185.75 4) 195.75

**28.** ఇరవై సూత్రాల అమలు కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడు ప్రారంభించింది?

1) 1970 2) 1975 3) 1980 4) 1985

**29.** రాష్ట్ర ప్రభుత్వం పాడిపరిశ్రమను అభివృద్ధి చేసే లక్ష్యంతో 'మిల్క్ మిషన్' పథకాన్ని ఎంత మొత్తంతో చేపట్టింది?

1) రూ. 4 వేల కోట్లు 2) రూ. 6 వేల కోట్లు

3) రూ. 8 వేల కోట్లు 4) రూ. 10 వేల కోట్లు

**30.** జయంతి ఎత్తిపోతల పథకం ఏ జిల్లాలో ఉంది?

1) గుంటూరు 2) ప్రకాశం 3) కృష్ణా 4) నెల్లూరు

**31.** రాష్ట్రంలోని మొత్తం మండలాల సంఖ్య?

1) 1028 2) 1128 3) 1228 4) 1328

**32.** కేంద్ర ప్రభుత్వం దేశంలో సంపూర్ణ పారిశుద్ధ్యం లక్ష్యంగా ప్రారంభించిన పథకం?

1) నిర్మల్ భారత్ అభియాన్ 2) భారత్ నిర్మాణ్

3) 20 సూత్రాల అమలు కార్యక్రమం 4) స్వావలంబన

**33.** జాతీయ మలేరియా నియంత్రణ కార్యక్రమాన్ని తొలిసారి ఎన్నో పంచవర్ష ప్రణాళిక కాలంలో నిర్వహించారు?

1) మొదటి 2) రెండో 3) మూడో 4) నాలుగో

**34.** ప్రపంచంలోనే మొదటిసారిగా 1952 లో జాతీయ స్థాయిలో కుటుంబ నియంత్రణ పథకాన్ని ప్రవేశపెట్టిన దేశం?

1) ఇండియా 2) అమెరికా 3) ఇంగ్లండ్ 4) చైనా

**35.** దేశంలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1980 - 81 2) 1983 - 84 3) 1984 - 85 4) 1986 - 87

**36.** జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం (NRHM) ను ఏ రోజున ప్రారంభించారు?

1) 2005 ఏప్రిల్ 12 2) 2006 ఏప్రిల్ 12

3) 2007 ఏప్రిల్ 12 4) 2008 ఏప్రిల్ 12

**37.** ఒక వ్యక్తికి సాధారణ శరీర, మానసిక వృద్ధి కోసం రోజుకు ఎంత అయోడిన్ అవసరం?

1) 25 - 50 మైక్రోగ్రాములు 2) 50 - 75 మైక్రోగ్రాములు

3) 100 - 150 మైక్రోగ్రాములు 4) 150 - 200 మైక్రోగ్రాములు

**38.** ఒక నిర్ణీత ప్రాంతంలో ఏడాది కాలంలో గర్భిణి, ప్రసవ కారణాల వల్ల, ప్రసవానంతరం ఎన్ని వారాల్లోగా మరణించిన తల్లుల సంఖ్యను ప్రసూతి మరణ రేటుగా పరిగణిస్తారు?

1) 2 వారాలు 2) 4 వారాలు 3) 6 వారాలు 4) 8 వారాలు

**39.** సాధారణంగా బావి చుట్టూ ఎంత దూరంలోపు సెప్టిక్ ట్యాంక్, మురికి నీటి గుంటలు ఉండకూడదు?

1) 50 అడుగులు 2) 100 అడుగులు

3) 150 అడుగులు 4) 200 అడుగులు

**40.** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరో సైన్సెస్ (NIMHANS) ఎక్కడ ఉంది?

1) హైదరాబాద్ 2) బెంగళూరు 3) చెన్నై 4) కోల్‌కత

**41.** ఏ వ్యాధిని 'జపనీస్ ఎన్‌సెఫలిటిస్' గా పేర్కొంటారు?

1) మశూచి 2) కుష్టు 3) నారికురుపు 4) మెదడువాపు

**42.** శస్త్రచికిత్స చేసే ముందు రోగికి ఇచ్చే విటమిన్?

1) ఎ 2) ఇ 3) బి 4) కె

**43.** పోలియో వ్యాక్సిన్‌ను కనుక్కున్నది ఎవరు?

1) ఎడ్వర్డ్ జెన్నర్ 2) జోనస్ శాల్క్

3) అలెగ్జాండర్ ఫ్లెమింగ్ 4) బాంటింగ్

**44.** కిందివాటిలో ప్రోటోజోవా వల్ల కలిగే వ్యాధి?

1) కాలాఅజార్ 2) గవద బిళ్లలు 3) మెదడువాపు 4) రింగ్‌వార్మ్

**45.** ELISA పరీక్ష ఏ వ్యాధి నిర్ధారణకు చేస్తారు?

1) క్షయ 2) మశూచి 3) ఎయిడ్స్ 4) మలేరియా

**46.** మనదేశంలో చివరి పోలియో కేసు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని హౌరా జిల్లాలో ఏ రోజు నమోదైంది?

1) 2010 జనవరి 13 2) 2011 జనవరి 13

3) 2012 జనవరి 13 4) 2013 జనవరి 13

**47.** ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ఎప్పుడు ఏర్పాటైంది?

1) 1982 2) 1984 3) 1986 4) 1988

**48.** జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమం ఎప్పుడు ప్రారంభమైంది?

1) 1976 2) 1986 3) 1996 4) 2006

**49.** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంతమంది జనాభాకు సేవలు అందిస్తుంది?

1) 5,000 - 10,000 2) 10,000 - 20,000

3) 20,000 - 30,000 4) 30,000 - 40,000

**50.** ప్లేగు వ్యాధి వేటి వల్ల కలుగుతుంది?

1) పందులు 2) ఎలుకలు 3) పిల్లులు 4) కుక్కలు

**51.** పాఠశాలకు వెళ్లే విద్యార్థుల ఆరోగ్యంలో మెరుగుదల కోసం 2010 నవంబరు 14 న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన పథకం?

1) ఇందిర బాల ఆరోగ్య రక్ష 2) రాజీవ్ బాల ఆరోగ్య రక్ష

3) జవహర్ బాల ఆరోగ్య రక్ష 4) గాంధీ బాల ఆరోగ్య రక్ష

**52.** కిందివాటిలో కలుషిత నీటి ద్వారా కలిగే వ్యాధి?

1) అతిసార 2) రింగ్‌వార్మ్ 3) మలేరియా 4) స్ఫోటకం

**53.** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందించే సేవ?

1) ఆరోగ్య పరిరక్షణ 2) వైద్య చికిత్స 3) వ్యాధి నివారణ 4) పైవన్నీ

**54.** కామెర్ల వల్ల ప్రభావితమయ్యే శరీర భాగం?

1) కాలేయం 2) ఊపిరితిత్తులు 3) మెదడు 4) చర్మం

**55.** వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ఏ వ్యాధులు రాకుండా ఏడాదిలోపు పిల్లలకు ఉచితంగా వ్యాక్సిన్లు అందజేస్తారు?

1) క్షయ, పోలియో, ధనుర్వాతం 2) కోరింత దగ్గు, కంఠసర్పి

3) హెపటైటిస్ - బి, తట్టు 4) పైవన్నీ

**56.** కిందివాటిలో వారం రోజుల వయసున్న పసిబిడ్డలకు ఇచ్చే వ్యాక్సిన్?

1) పొంగు వ్యాక్సిన్ ఒక డోసు 2) బి.సి.జి. వ్యాక్సిన్ ఒక డోసు

3) డి.పి.టి. వ్యాక్సిన్ ఒక డోసు 4) టైఫాయిడ్ వ్యాక్సిన్ ఒక డోసు

**57.** కిందివాటిలో దేన్ని 'మద్రాస్ ఐ'గా పేర్కొంటారు?

1) కళ్లకలక 2) మెల్లకన్ను 3) ట్రకోమా 4) కేటరాక్ట్

**58.** ఆరోగ్య కేంద్రాల సరైన వరస క్రమాన్ని గుర్తించండి.

1) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రం, తాలూకా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రి.

2) తాలూకా ఆసుపత్రి, ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆసుపత్రి.

3) ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తాలూకా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రి.

4) ఉపకేంద్రం, తాలూకా ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ఆసుపత్రి.

**59.** వెయ్యి లీటర్ల నీటిని శుభ్రం చేయడానికి అవసరమైన బ్లీచింగ్ పౌడర్ పరిమాణం?

1) 1.5 గ్రాములు 2) 2.5 గ్రాములు 3) 3.5 గ్రాములు 4) 4.5 గ్రాములు

**60.** ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంఖ్యలో ప్రస్తుతం ప్రపంచంలో భారత్ స్థానం?

1) 1 2) 2 3) 3 4) 4

**61.** రాజ్యాంగంలోని ఏ అధికరణం ప్రకారం సాంస్కృతిక లేదా భాషాపరమైన మైనారిటీ వర్గాలకు తన భాష, సంస్కృతిని సంరక్షించుకునే హక్కు ఉంది?

1) 26 2) 27 3) 28 4) 29

**62.** జాతీయ ఆహార భద్రత బిల్లు - 2013 లోని ఏ అధ్యాయం గిరిజన ప్రాంతాలు, ఇతర బలహీన వర్గాలకు జాతీయ ఆహార భద్రత పథకం ప్రయోజనాలు ఎలా అందించాలనే విషయాన్ని స్పష్టంగా పేర్కొంది?

1) 8 2) 10 3) 12 4) 14

**63.** షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయతీ నిబంధనల విస్తరణ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

1) 1992 2) 1994 3) 1996 4) 1998

**64.** బ్రిటిష్ ప్రభుత్వం భారత శిక్షాస్మృతిని (ఐపీసీ) ఎప్పుడు రూపొందించింది?

1) 1850 2) 1860 3) 1870 4) 1880

**65.** కింది ఏ రాష్ట్రంలోని ఆదివాసీలు ఆరో షెడ్యూల్ నిబంధనల పరిధిలోకి రారు?

1) ఆంధ్రప్రదేశ్ 2) అసోం 3) మేఘాలయ 4) త్రిపుర

**66.** దేశవ్యాప్తంగా గ్రామీణ స్థాయిలో పంచాయతీరాజ్ వ్యవస్థ ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 1949 2) 1959 3) 1969 4) 1979

**67.** ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగలు కలిగి ఉన్న ఆర్థిక వ్యవస్థ?

1) ఆహార సేకరణ ఆర్థిక వ్యవస్థ 2) వ్యవసాయక ఆర్థిక వ్యవస్థ

3) పశుపోషణ ఆర్థిక వ్యవస్థ 4) పైవన్నీ

**68.** 2012 - 13 కేంద్ర బడ్జెట్ సవరించిన అంచనాల ప్రకారం మొత్తం కేటాయింపుల్లో ఎస్సీలకు కేటాయించింది?

1) 8.43% 2) 9.43% 3) 10.43% 4) 11.43%

**69.** వెట్టిచాకిరీ నిషేధ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

1) 1956 2) 1961 3) 1976 4) 1986

**70.** భారత రాజ్యాంగంలోని ఏ నిబంధన ప్రకారం స్త్రీ, పురుష వివక్ష చూపకూడదు?

1) 15 (1) 2) 16 (1) 3) 17 (1) 4) 18 (1)

**71.** వ్యవసాయ భూ పంపిణీకి 'వసుంధర' పథకాన్ని ప్రారంభించిన రాష్ట్రం?

1) మహారాష్ట్ర 2) ఒడిశా 3) మధ్యప్రదేశ్ 4) కేరళ

**72.** నేషనల్ ఎయిడ్స్ రిసెర్చ్ సెంటర్ ఎక్కడ ఉంది?

1) పుణె 2) కోల్‌కత 3) ముంబయి 4) హైదరాబాద్

**73.** ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన తెగల భాషలు ఏ భాషా కుటుంబానికి చెందినవి?

1) ద్రవిడ భాషా కుటుంబం 2) ఆస్ట్రిక్ భాషా కుటుంబం

3) ఇండో - యూరోపియన్ భాషా కుటుంబం 4) పైవన్నీ

**74.** 'గాంధియన్ కాన్‌స్టిట్యూషన్ ఫర్ ఫ్రీ ఇండియా' పుస్తక రచయిత?

1) మోక్షగుండం విశ్వేశ్వరయ్య 2) శ్రీమాన్ నారాయణ్ అగర్వాల్

3) వి.కె.ఆర్.వి. రావు 4) దాదాభాయ్ నౌరోజీ

**75.** భారత పార్లమెంట్ వజ్రోత్సవ సమావేశం ఏ రోజు నిర్వహించారు?

1) 2010 మే 13 2) 2011 మే 13 3) 2012 మే 13 4) 2013 మే 13

**76.** దేశంలోని గిరిజనుల అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళిక రూపకల్పన దిశగా అయిదు ప్రాథమిక సూత్రాలను నిర్దేశించిన ప్రముఖుడు?

1) బి.ఆర్. అంబేద్కర్ 2) జవహర్‌లాల్ నెహ్రూ

3) మహాత్మాగాంధీ 4) లాల్‌బహదూర్ శాస్త్రి

**77.** 'బోడోల్యాండ్' ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ ఏ రాష్ట్రానికి సంబంధించింది?

1) పశ్చిమ బెంగాల్ 2) మహారాష్ట్ర 3) గుజరాత్ 4) అసోం

**78.** 2003 లో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు జాతీయ కమిషన్‌లను ఏర్పాటు చేశారు?

1) 79 2) 89 3) 99 4) 109

**79.** వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1991 2) 1993 3) 1995 4) 1997

**80.** మండల్ కమిషన్ సిఫారసులు ఎవరికి సంబంధించినవి?

1) ఎస్సీలు 2) ఎస్టీలు 3) ఓబీసీలు 4) మైనారిటీలు

**81.** జాతీయ మహిళా కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1990 2) 1992 3) 1994 4) 1996

**82.** జాతీయ మహిళా కమిషన్ మొదటి అధ్యక్షురాలు?

1) మోహినీ గిరి 2) విభా పార్థసారథి

3) పూర్ణిమా అద్వానీ 4) జయంతీ పట్నాయక్

**83.** 2011 జనగణన సంఖ్యాపరంగా ఎన్నోది?

1) 12 2) 13 3) 14 4) 15

**84.** 2011 జనగణన ప్రకారం దేశంలోని జిల్లాల సంఖ్య?

1) 440 2) 540 3) 640 4) 740

**85.** షెడ్యూల్డ్ కులాలవారిని 'హరిజనులు' గా సంబోధించింది?

1) మహాత్మాగాంధీ 2) బి.ఆర్. అంబేద్కర్

3) జవహర్‌లాల్ నెహ్రూ 4) ఇందిరాగాంధీ

**86.** దళితవాడలకు తాగునీటి సౌకర్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం?

1) ఇందిర జీవనధార 2) రాజీవ్ జీవనధార

3) గాంధీ జీవనధార 4) అంబేద్కర్ జీవనధార

**87.** పంచాయతీల్లో మహిలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం?

1) బీహార్ 2) సిక్కిం 3) చత్తీస్‌గఢ్ 4) రాజస్థాన్

**88.** మహిళా సాధికారత కోసం 'భాగీదారీ' అనే వినూత్న కార్యక్రమాన్ని ఎక్కడ ప్రారంభించారు?

1) మహారాష్ట్ర 2) న్యూఢిల్లీ 3) మధ్యప్రదేశ్ 4) గోవా

**89.** అంటరానితనాన్ని నిషేధిస్తున్న నిబంధన?

1) 15 2) 16 3) 17 4) 18

**90.** చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పిస్తున్న రాజ్యాంగ సవరణ బిల్లు?

1) 104 2) 106 3) 108 4) 110

**91.** రాజ్యాంగంలోని నాలుగో భాగంలో ఉన్నవి?

1) ప్రాథమిక హక్కులు 2) ప్రాథమిక విధులు

3) ఆదేశిక సూత్రాలు 4) 1, 2

**92.** రాజ్యాంగాన్ని తయారు చేయడానికి రాజ్యాంగ సభ ఎన్ని ముఖ్యమైన కమిటీలను ఏర్పాటు చేసింది?

1) 11 2) 13 3) 15 4) 17

**93.** మన దేశంలో ఎన్ని రకాల నగరపాలక సంస్థలు ఉన్నాయి?

1) 5 2) 6 3) 7 4) 8

**94.** నగరపాలక సంస్థల అధికార పరిధిలో ఎన్ని అంశాలు ఉంటాయి?

1) 15 2) 16 3) 17 4) 18

**95.** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం - 1994 ప్రకారం రాష్ట్రంలోని ఎన్ని జిల్లాల్లో జిల్లా పరిషత్‌లను ఏర్పాటు చేశారు?

1) 20 2) 21 3) 22 4) 23

**96.** సహకార పతాకంలోని రేఖల సంఖ్య?

1) 3 2) 5 3) 7 4) 9

**97.** ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

1) 1962 2) 1964 3) 1966 4) 1968

**98.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ (APCOB)ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1961 2) 1963 3) 1965 4) 1967

**99.** ఆంధ్రప్రదేశ్ మహిళా ఆర్థిక సహకార సంస్థను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1975 2) 1980 3) 1985 4) 1990

**100.** కిందివాటిలో సహకార పరపతి సంస్థలకు సంబంధించిన కమిటీ?

1) వైద్యనాథన్ కమిటీ 2) రాకేష్ మోహన్ కమిటీ

3) నరసింహన్ కమిటీ 4) వెంకటాచలయ్య కమిటీ

**101.** ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో అత్యధికంగా 425 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి?

1) పశ్చిమ గోదావరి 2) కృష్ణా 3) తూర్పుగోదావరి 4) గుంటూరు

**102.** ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సంఘాల చట్టం 1995 ప్రకారం రాష్ట్రంలో అత్యధికంగా ఏ సహకార సంఘాలు ఉన్నాయి?

1) పొదుపు సహకార సంఘాలు 2) చేనేత పారిశ్రామిక సహకార సంఘాలు

3) పాల ఉత్పత్తిదార్ల సహకార సంఘాలు 4) వినియోగదార్ల సహకార సంఘాలు

**103.** సహకారోద్యమ వ్యాప్తికి కృషి చేసిన వారిలో ప్రముఖుడు?

1) జవహర్‌లాల్ నెహ్రూ 2) మోక్షగుండం విశ్వేశ్వరయ్య

3) సర్దార్ వల్లభాయ్ పటేల్ 4) లాల్‌బహదూర్ శాస్త్రి

**104.** దేశంలో సహకార పరపతి సంఘాల చట్టం అమల్లోకి వచ్చిన ఘటనకు 2014 మార్చి 25 నాటికి ఎన్ని సంవత్సరాలు పూర్తికానున్నాయి?

1) 90 2) 100 3) 110 4) 120

**105.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సహకార సంఘం (ఆప్కో)ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1972 2) 1974 3) 1976 4) 1978

**106.** రాజ్యాంగ సవరణ విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?

1) ఆస్ట్రేలియా 2) అమెరికా 3) ఫ్రాన్స్ 4) దక్షిణాఫ్రికా

**107.** భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ఏ దేశ రాజ్యాంగంలోని 'బిల్ ఆఫ్ రైట్స్'ను పోలి ఉన్నాయి?

1) ఐర్లాండ్ 2) జపాన్ 3) జర్మనీ 4) అమెరికా

**108.** కుల, మత, జాతి, లింగ, జన్మస్థల ఆధారంగా వివక్ష నిషేధం గురించి తెలియజేస్తున్న నిబంధన?

1) 14 2) 15 3) 16 4) 17

**109.** రాజ్యాంగబద్ధంగా ఒక వ్యక్తి నిర్వర్తించాల్సిన పనిని అతను నిర్వర్తించనప్పుడు ఆ పనిని నిర్వహించమని అతడిని కోర్టు ఆదేశించడం..?

1) హెబియస్ కార్పస్ 2) కోవారంటో

3) సెర్షియోరరీ 4) మాండమస్

**110.** లోక్‌సభ స్పీకర్ తన రాజీనామా లేఖను ఎవరికి పంపిస్తారు?

1) ప్రధానమంత్రి 2) రాష్ట్రపతి 3) ఉపరాష్ట్రపతి 4) డిప్యూటీ స్పీకర్

**111.** ప్రస్తుతం దేశంలోని హైకోర్టుల సంఖ్య?

1) 21 2) 22 3) 23 4) 24

**112.** కిందివాటిలో జాతీయ పార్టీ కానిది?

1) బీజేపీ 2) కాంగ్రెస్-ఐ 3) బీఎస్పీ 4) డీఎంకే

**113.** సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) ఏర్పడి 2014 నాటికి ఎన్నేళ్లు పూర్తయ్యాయి?

1) 40 2) 50 3) 60 4) 70

**114.** జిల్లా పరిషత్‌లో ఉండే స్థాయీ సంఘాల సంఖ్య?

1) 5 2) 6 3) 7 4) 8

**115.** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు ఏటా ఏ రెండు రోజుల్లో తప్పనిసరిగా గ్రామసభ నిర్వహించాలి?

1) జనవరి 14, జులై 3 2) ఫిబ్రవరి 14, ఆగస్టు 3

3) మార్చి 14, సెప్టెంబరు 3 4) ఏప్రిల్ 14, అక్టోబరు 3

**116.** మేయర్‌కు సంబంధించి సరికానిది?

1) ఇతడు నగర మొదటి పౌరుడు. 2) ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు.

3) పదవీ కాలం అయిదేళ్లు. 4) రెండోసారి ఎన్నిక కావచ్చు.

**117.** దేశంలో మొదటి మున్సిపల్ కార్పొరేషన్‌ను ఏ నగరంలో ఏర్పాటు చేశారు?

1) మద్రాస్ 2) ఢిల్లీ 3) కలకత్తా 4) బొంబాయి

**118.** పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించేది?

1) రాష్ట్ర ఎన్నికల సంఘం 2) కేంద్ర ఎన్నికల సంఘం

3) జిల్లా కలెక్టరు 4) 1, 2

**119.** పంచాయతీల కార్యకలాపాల సంఖ్యను 29 అంశాలుగా నిర్ణయించిన నిబంధన?

1) 243 - E 2) 243 - F 3) 243 - G 4) 243 - H

**120.** ఆంధ్రప్రదేశ్ : మండల పంచాయితీ :: మధ్యప్రదేశ్ : ?

1) జన్‌పథ్ పంచాయతీ 2) తాలుకా పంచాయతీ

3) పంచాయతీ సంఘ్ 4) అంచల్ కమిటీ

**121.** కిందివాటిలో 2005లో ప్రారంభించని పథకం?

1) భారత్ నిర్మాణ్

2) ఎన్‌ఆర్‌హెచ్‌ఎం

3) రాజీవ్ గాంధీ గ్రామీణ్ విద్యుదీకరణ యోజన

4) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం

**122.** బంగారు తల్లి పథకంలో ఆడపిల్ల పుట్టగానే అందించే మొత్తం?

1) రూ. 1,000 2) రూ. 1,500 3) రూ. 2,000 4) రూ. 2,500

**123.** రాజీవ్ యువకిరణాలు పథకాన్ని ఏ రోజున ప్రారంభించారు?

1) 2010 ఆగస్టు 20 2) 2011 ఆగస్టు 20

3) 2012 ఆగస్టు 20 4) 2013 ఆగస్టు 20

**124.** పేదరికంలో ఉన్న మహిళల రుణావసరాలను తక్షణమే తీర్చే లక్ష్యంతో రూ. 1000 కోట్ల ప్రారంభ నిధితో 2011 సెప్టెంబరు 11న పశ్చిమ గోదావరి జిల్లా పూళ్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన పథకం?

1) స్త్రీ నిధి 2) వైఎస్ఆర్ అభయ హస్తం

3) ఆసరా 4) జనశ్రీ బీమా యోజన

**125.** కిందివాటిలో రాష్ట్రంలో ముందుగా ప్రారంభించిన పథకం?

1) రాజీవ్ పల్లెబాట 2) రాజీవ్ ఇంటర్నెట్ విలేజ్

3) రాజీవ్ గృహకల్ప 4) రాజీవ్ స్వగృహ

**126.** రాష్ట్రంలో వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని తొలిసారిగా ఏ పంటకు కల్పించారు?

1) మిరప 2) టమాటా 3) వేరుశనగ 4) మామిడి

**127.** రాష్ట్రంలో 'జలయజ్ఞం' ప్రారంభించిన సంవత్సరం?

1) 2004 2) 2005 3) 2006 4) 2007

**128.** దేశంలో తొలిసారిగా ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను ఏ రాష్ట్రం ప్రవేశపెట్టింది?

1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక 3) మధ్యప్రదేశ్ 4) చత్తీస్‌గఢ్

**129.** 2013 లో రాష్ట్రంలో మూడు విడతలుగా పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజులను గుర్తించండి.

1) మే 23, 27, 31 2) జులై 23, 27, 31

3) ఆగస్టు 23, 27, 31 4) అక్టోబరు 23, 27, 31

**130.** రూ. 300 కోట్ల పెట్టుబడితో ఏటా లక్ష ట్రాక్టర్లు తయారు చేయాలన్న లక్ష్యంతో ఆసియాలోనే అతి పెద్ద ప్లాంటును మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థ ఇటీవల ఎక్కడ ఏర్పాటు చేసింది?

1) అనకాపల్లి 2) జహీరాబాద్ 3) నంద్యాల 4) నిర్మల్

**131.** ఒక సంస్థ రోజువారీ వ్యాపార కార్యకలాపాలను తేదీల వారీగా, గణాంకశాస్త్ర సూత్రాల ఆధారంగా డెబిట్, క్రెడిట్‌లుగా ఒక క్రమపద్ధతిలో నమోదు చేసే విధానాన్ని ఏమంటారు?

1) బుక్ కీపింగ్ 2) అకౌంటింగ్ 3) ఆడిట్ 4) బడ్జెట్

**132.** విత్తసంబంధమైన లావాదేవీలు, నిర్వహణలు అన్నింటిని ఖాతాలుగా రాసిపెట్టడాన్ని ఏమంటారు?

1) బడ్జెట్ 2) బుక్ కీపింగ్ 3) అకౌంటింగ్ 4) తనిఖీ

**133.** ఖాతాలను పరిశీలించి, విత్త సంబంధమైన నిర్వహణలు సక్రమంగా ఉన్నదీ, లేనిదీ తనిఖీ చేయడాన్ని ఏమంటారు?

1) అకౌంటింగ్ 2) ఆడిట్ 3) సోదా 4) ఏదీకాదు

**134.** వ్యక్తిగత ఖాతాలు, నగదు ఖాతాను పరిగణనలోకి తీసుకోవడాన్ని ఏమంటారు?

1) ఒంటిపద్దు 2) జంటపద్దు 3) ఆడిట్ 4) కోశాగారం

**135.** ప్రతి వ్యవహారంలో తీసుకున్న ప్రయోజనానికి, ఇచ్చిన ప్రయోజనానికి సంబంధించిన పుస్తక నమోదు విధానాన్ని ఏమంటారు?

1) అకౌంటింగ్ 2) జంటపద్దు 3) ఒంటిపద్దు 4) ఏదీకాదు

**136.** కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలో బడ్జెట్ డివిజన్ ఎక్కడ ఉంది?

1) వ్యవసాయ శాఖలో 2) రెవెన్యూ శాఖలో

3) ఆర్థిక వ్యవహారాల శాఖలో 4) ఆర్థిక సమన్వయ శాఖలో

**137.** కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ ఎవరికి సలహా, సహకారం అందిస్తారు?

1) అంచనాల సంఘం 2) ప్రభుత్వ ఖాతాల సంఘం

3) ప్రభుత్వ ఉపక్రమాల సంఘం 4) ఆర్థిక మంత్రిత్వ శాఖ

**138.** తొలిపద్దు పుస్తకం అంటే..?

1) చిట్టా 2) పుటా 3) ఆవర్జా 4) ఇన్‌వాయిస్

**139.** రాష్ట్రం విత్త సంబంధమైన కార్యకలాపాలను కిందివాటిలో ఏ పద్ధతి ద్వారా నియంత్రిస్తుంది?

1) విత్తపాలన 2) ప్రభుత్వ పాలన 3) బడ్జెట్ 4) పంచవర్ష ప్రణాళిక

**140.** ప్రభుత్వ లేదా ప్రయివేట్ సంస్థ అయినా ఆర్థిక లావాదేవీలను వ్యవస్థాపరంగా నిర్వహించడాన్ని ఏమంటారు?

1) ప్రణాళికా సంఘం 2) సమన్వయం 3) ఖాతా 4) తనిఖీ

**141.** భారతదేశంలో ప్రభుత్వ ఖాతాలు నిర్వహించేది?

1) ప్రణాళికా సంఘం 2) జాతీయ శాంపిల్ సర్వే

3) కేంద్ర గణాంక వ్యవస్థ 4) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్

**142.** మలిపద్దు పుస్తకం అని దేన్ని పిలుస్తారు?

1) చిట్టా 2) ఇన్‌వాయిస్ 3) ఆవర్జా 4) ఏదీకాదు

**143.** భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ విధి?

1) ఒక ఖాతాల నిర్వహణ 2) ఆడిట్

3) పై రెండూ 4) పైవేవీ కాదు

**144.** ఆర్థిక బిల్లులు..?

1) రాష్ట్రపతి అనుమతి లేనిదే ప్రవేశపెట్టకూడదు.

2) రాజ్యసభలో ముందుగా ప్రవేశపెట్టకూడదు

3) రాజ్యసభ తిరస్కరించకూడదు.

4) పైవన్నీ

**145.** ప్రభుత్వ ఖాతాల సంఘంలో లోక్‌సభ సభ్యులు ఎంతమంది ఉంటారు?

1) 5 2) 10 3) 15 4) 20

**146.** బడ్జెట్ ఆడిట్‌పై నియంత్రణకు భారత పార్లమెంట్ సాధనం?

1) అంచనాల సంఘం 2) హక్కుల సంఘం

3) ప్రభుత్వ ఖాతాల సంఘం 4) ఆడిట్ పునఃపరిశీలన సంఘం

**147.** రైల్వే ఖాతాలను నిర్వహించేది?

1) కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ 2) రైల్వే ఆర్థిక కమిషన్

3) కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ 4) రైల్వే జనరల్ మేనేజర్

**148.** అరువుపై కొన్న సరుకుల వివరాలను మాత్రమే రాయడాన్ని ఏమంటారు?

1) కొనుగోలు చిట్టా 2) అమ్మకపు చిట్టా

3) పై రెండూ 4) ఏదీకాదు

**149.** అరువుపై సరుకు అమ్మినప్పుడు దాన్ని ధ్రువీకరిస్తూ రుణగ్రహీతల నుంచి పొందే పత్రాన్ని ఏమంటారు?

1) నగదు చిట్టా 2) వసూలు హుండీ చిట్టా

3) కొనుగోలు చిట్టా 4) అమ్మకపు చిట్టా

**150.** సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?

1) 1919 2) 1920 3) 1923 4) 1921

# జవాబులు

**1-1; 2-2; 3-3; 4-3; 5-3; 6-1; 7-3; 8-4; 9-2; 10-2; 11-4; 12-4; 13-2; 14-4; 15-3; 16-4; 17-2; 18-3; 19-3; 20-1; 21-1; 22-4; 23-4; 24-3; 25-1; 26-2; 27-3; 28-2; 29-2; 30-3; 31-2; 32-1; 33-1; 34-1; 35-4; 36-1; 37-3; 38-3; 39-3; 40-2; 41-4; 42-4; 43-2; 44-1; 45-3; 46-2; 47-3; 48-1; 49-3; 50-2; 51-3; 52-1; 53-4; 54-1; 55-4; 56-2; 57-1; 58-3; 59-2; 60-3; 61-4; 62-4; 63-3; 64-2; 65-1; 66-2; 67-4; 68-3; 69-3; 70-1; 71-2; 72-1; 73-4; 74-2; 75-3; 76-2; 77-4; 78-2; 79-2; 80-3; 81-2; 82-4; 83-4; 84-3; 85-1; 86-4; 87-1; 88-2; 89-3; 90-3; 91-3; 92-2; 93-4; 94-4; 95-3; 96-3; 97-2; 98-2; 99-1; 100-1; 101-2; 102-3; 103-1; 104-3; 105-3; 106-4; 107-4; 108-2; 109-4; 110-4; 111-4; 112-4; 113-2; 114-3; 115-4; 116-2; 117-1; 118-1; 119-3; 120-1; 121-4; 122-4; 123-2; 124-1; 125-1; 126-1; 127-1; 128-2; 129-2; 130-2; 131-1; 132-3; 133-2; 134-1; 135-2; 136-3; 137-2; 138-1; 139-3; 140-4; 141-4; 142-3; 143-3; 144-4; 145-3; 146-3; 147-3; 148-1; 149-2; 150-4**

(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని రూపొందించింది: RICE ఇన్‌స్టిట్యూట్ నిపుణుల బృందం)

www.eenadupratibha.net